GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 337 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 16.06.2025 | పేజీలు : 3

## కుప్పకూలిన హెలికాప్టర్

### -చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం



**టి మీడియ,జూన్ 15,ఉత్తరాఖండ్:** ఉత్తరాఖండ్‌లో మరో విషాద ఘటన జరిగింది. గౌరీకుండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఆర్యన్ ఏవియేషన్‌కు చెందిన హెలికాప్టర్ గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్ వెళు తుండగా ప్రమాదం జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం, ఆదివారం ఉదయం ఆర్యన్ ఏవియేషన్? కంపెనీ హెలికాప్టర్? 5.20 నిమిషాలకు కేదార్?నాథ్? నుంచి భక్తులతో గుప్తకాశీ వెళ్తున్న క్రమంలో ఘటన జరిగింది. ఈ మేరకు వాతావరణం అనుకూలంగా లేకపోవడంతో బయలుదేరిన 10 నిమిషాలకే హెలికాప్టర్? కూలిపోయింది. దీంతో పైలట్?, ఓ చిన్నారితో పాటు హెలికాప్టర్?లో ఏడుగురు ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. సమాచారం అందుకున్న అధికారులు, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం, పోలీసులతో సహా అన్ని రెస్క్యూ బృందాలు ఘటన స్థలానికి చేరుకుని వెంటనే సహాయక చర్యలు చేపట్టాయి.

## ప్రభుత్వ పాఠశాలల్లో...

## ఆధునిక సాంకేతిక

# బోధనా సేవలు





- ఆరు సంస్థల తో ప్రభుత్వం ఒప్పందం
- సీఎం రేవంత్ సమక్షం లో సంత కాలు

**టి మీడియ,జూన్ 15,హైదరాబాద్ బ్యూరో:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన 6 ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్‌టెక్ సదుపాయాలు అందించనుంది. ఆ మేరకు వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలతో రాష్ట్ర విద్యా శాఖ అధికారులు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. రోహిణి నందన్ నీలేకని గారి నేతృత్వంలోని ఎక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ గారి నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే గారి అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్దార్ గారు నిర్వహిస్తున్న పైజామ్ పౌండేషన్, సఫీనా హుస్సేన్ గారి అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యా శాఖ %వీఉఖ% కుదుర్చుకుంది.రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో ప్రమాణాలు పెంచాలన్న ముఖ్యమంత్రి గారి నిర్ణయం మేరకు ఆయా సంస్థలు ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నాయి. దేశంలో పేరొందిన సంస్థల భాగస్వామ్యంతో సదుపాయాలు కల్పించడం వల్ల రాష్ట్ర విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు అవకాశం ఉంది. కృత్రిమ మేధ ఆధారిత ప్లాట్ ఫారమ్‌తో ఏక్ స్టెప్ సంస్థ 540 పాఠశాలలలో పని చేస్తుంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో 5 వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లీషు భాషలతో పాటు మ్యాథ్స్ బేసిక్స్ను ఈ సంస్థ అందిస్తుంది. ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు ఫిజిక్స్ వాలా సంస్థ సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తుంది. రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి విద్యార్థుల పాఠ్యాంశాలకు అనుగుణంగా ఖాన్ అకాడమీ వీడియో ఆధారిత సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ శిక్షణను అందజేస్తుంది.ప్రజ్వల ఫౌండేషన్ 6వ తరగతి నుంచి క్లాస్ 12 వరకు విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్తంగా బాల సురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు పై జమ్ ఫౌండేషన్ కోడింగ్ మరియు కంప్యుటేషనల్ థింకింగ్‌పై శిక్షణను అందిస్తుంది.ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేలకు పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు, బాలికల అక్షరాస్యత, విద్యా అవకాశాలను మెరుగుపరచం కోసం పనిచేస్తుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు గారితో పాటు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## హెలికాప్టర్ ప్రమాదంపై దర్యాప్తు

- హైలెవెల్ కమిటీ ఏర్పాటు
- సర్వీసులు నిలిపివేత



**టి మీడియ,జూన్ 15,ఉత్తరాఖండ్:** ఉత్తరాఖండ్‌లోని గౌరీకుండ్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన హెలికాప్టర్ కూలిన ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేయనుంది. కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రం – గుప్త కాశీ పట్టణంలోని ఆర్యన్ హెలిప్యాడ్ రూట్‌లో రాకపోకలు సాగిస్తున్న ఈ హెలికాప్టర్ ఎందుకు కూలిందనే వివరాలను ఏఏఐబీ తెలుసుకోనుంది. ఈ మేరకు భారత విమానయాన శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రమాద కారణాలను తెలుసుకునేందుకు ఏఏఐబీ దర్యాప్తు చేస్తుందని వెల్లడించింది. ఈనేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా చార్‌ధామ్ మార్గంలో హెలికాప్టర్ సర్వీసులను రెండు రోజుల పాటు నిలిపివేయాలని ఉత్తరాఖండ్ సర్కారు నిర్ణయించింది. వాతావరణ ప్రతికూలతలు, ప్రయాణికుల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

### మహారాష్ట్రకు చెందిన దంపతులు, కుమార్తె

మహారాష్ట్రలోని యావత్మల్‌కు చెందిన రాజ్‌కుమార్ జైస్వాల్–శ్రద్ధా దంపతులు, వారి రెండేళ్ల కుమార్తె కాశీ హెలికాప్టర్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వీరితో కూడిన హెలికాప్టర్ ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటలకు కేదార్‌నాథ్ నుంచి గుప్త్ కాశీకి బయలుదేరింది. గౌరీ కుండ్ అడవులకు దాదాపు 5 కి.మీ ఎగువ ఉన్న కొండ ప్రాంతానికి చేరుకోగానే అది కూలిపోయింది. మహారాష్ట్రలోని వణికి చెందిన మాజీ ఎమ్మెల్యే విశ్వాస్ నందేకర్ ఈవిషయాన్ని విలేకరులకు తెలియజేశారు. ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం చేసే రాజ్?కుమార్ జైస్వాల్ ఫ్యామిలీ జూన్? 12న యావత్మల్ నుంచి కేదార్‌నాథ్‌కు బయలుదేరి వెళ్లిందని అని ఆయన చెప్పారు. ఈ ప్రమాదంలో చనిపోయిన ఏడుగురిలో నలుగురు భక్తులతో పాటు శిశువు, హెలికాప్టర్ పైలట్, బద్రీనాథ్–కేదార్‌నాథ్ ఆలయ ఉద్యోగి ఉన్నారు.

### ఆర్మీలో 15 ఏళ్లు పనిచేసిన పైలట్

ఈ ప్రమాదంలో చనిపోయిన హెలికాప్టర్ పైలట్ పేరు రాజ్‌వీర్ సింగ్ చౌహాన్. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఉన్న శాస్త్రీ నగర్ వాస్తవ్యుడు. ఆయన భారత ఆర్మీలో దాదాపు 15 ఏళ్లకుపైగా సేవలు అందించారు. హెలికాప్టర్ నడపడంలో మంచి అనుభవం ఉంది. రాజ్‌వీర్ సింగ్ చౌహాన్ మరణం గురించి ఆయన తండ్రికి అధికార వర్గాలు సమాచారాన్ని అందించాయి. దట్టమైన పొగమంచు వల్ల పైలట్‌కు మార్గం సరిగ్గా కనిపించక ఈ ప్రమాదం జరిగి ఉండొచ్చని రుద్రప్రయాగ్ జిల్లా విపత్తు నిర్వహణ విభాగం అధికారి నందన్ సింగ్ రాజ్వార్ చెప్పారు.


### అత్యున్నత స్థాయి కమిటీ

హెలికాప్టర్ ప్రమాద ఘటనపై సమీక్షించేందుకు ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి ఆదివారం అత్యున్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కేదార్‌నాథ్ పుణ్యక్షేత్రానికి రాకపోకలు సాగించే హెలికాప్టర్ సర్వీసుల భద్రతను మరింత పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. హెలికాప్టర్ సర్వీసులను నడిపే సంస్థలు పాటించాల్సిన భద్రతా ప్రమాణాల పెంపుపైనా చర్చలు జరిపారు. ఈ సమావేశం అనంతరం హెలికాప్టర్ సర్వీసుల నిర్వహణపై సీఎం ధామి కొన్ని స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేశారు. హెలికాప్టర్ల పూర్తిస్థాయి సాంకేతిక స్థితిగతుల తనిఖీని తప్పనిసరి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందుకోసం హెలికాప్టర్ సర్వీసుల ఆపరేటర్లు నిర్దిష్టమైన నిబంధనలను పాటించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రం పరిధిలో జరిగిన అన్ని హెలికాప్టర్ ప్రమాదాలపై సమగ్ర దర్యాప్తునకు అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని సీఎం ధామి ప్రకటించారు. హెలికాప్టర్ ప్రమాదాలకు గల కారణాలతో అది అందించే అధ్యయన నివేదిక ఆధారంగా తదుపరి నిర్ణయాలు ఉంటాయన్నారు. ఈ ప్రమాదాలకు కారణమైన వ్యక్తులు, సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

# ముందు పరిషత్

## ఆ తర్వాత పంచాయతీ

- 15 రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్
- మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు..




**టి మీడియా, జూన్ 15, ఖమ్మం బ్యూరో:**

స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.. ఈ నెలాఖరులోగా స్థానికఎన్నికల నోటిఫికేషన్ విడుదలవుతుందని పేర్కొన్నారు. సోమవారం కేబినెట్‌లో చర్చించాక ఎన్నికల తేదీపై స్పష్టత వస్తుందని మంత్రి పొంగులేటి వివరించారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగుతాయన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల అనంతరం.. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయని మంత్రి పొంగులేటి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు 15 రోజుల గడువు మాత్రమే ఉందని.. కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు. గెలిచే అవకాశాలున్న అభ్యర్థులనే ఎంపిక చేస్తామని స్పష్టంచేశారు. కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ, కూసుమంచి మండలం, తిరుమలాయపాలెం మండలం, నేలకొండపల్లి మండలానికి చెందిన ముఖ్య నాయకులతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమావేశం నిర్వహించారు. ఒక్కో మండలం వారీగా సమావేశం నిర్వహించిన మంత్రి%ౌ% ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై మాట్లాడారు. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థలకు ఎన్నికల షెడ్యూల్ వస్తుందని పేర్కొన్నారు. నాయకులు ఎవరైనా ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ల ఆధారంగా ఎన్నికల్లో గెలిచే అవకాశాలు ఎక్కువ ఉన్న అభ్యర్థులను మాత్రమే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని పొంగులేటి పేర్కొన్నారు. రాబోవు వారం రోజుల్లోనే అర్హులైన రైతు సోదరులందరికీ కుంట మొదలుకోని ఎన్ని ఎకరాలుంటే అన్ని ఎకరాల వరకు రైతు భరోసా, సన్నాలకు రైతు బోనస్ వారి వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల ఆవశ్యకతను ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత స్థానిక నాయకులదేనని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించుకోవడమే కాదు%ౌ% వాటి నిర్మాణం పూర్తి చేయించే బాధ్యత కూడా నాయకులే చూసుకోవాలన్నారు.

# కుప్పకూలిన వంతెన

## నలుగురు మృతి

**టి మీడియ, జూన్ 15,పుణె :** మహారాష్ట్రలోని పుణెలో ఇంద్రయాణి నదిపై ఉన్న పురాతన వంతెన కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో నదిలో పడి పలువురు పర్యాటకులు మునిగిపోయారు. నలుగురు మృతి చెందగా,18మంది గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద సమాచారం తెలిసి రంగంలోకి దిగిన సహాయక బృందాలు ఆరుగురిని రక్షించాయి. ఇద్దరి మృతదేహాలను వెలికితీయగా, మరో ఇద్దరి మృతదేహాలు వంతెన కింద దొరికినట్లు అధికారులు తెలిపారు. మిగతావారి కోసం గాలింపు కొనసాగుతోంది. అయితే, ముందుగా చాలా మంది చనిపోయినట్లు కథనాలు వెలువడ్డాయి.ఆదివారం కావడం వల్ల పెద్ద సంఖ్యలో కుండమలకు వచ్చిన పర్యాటకుల్లో పలువురు వంతెనపైకి చేరుకున్న సమయంలో ప్రమాదం జరిగింది. ఆ బ్రిడ్జి కొన్ని దశాబ్దాల క్రితం నిర్మించినదని అధికారులు తెలిపారు. వంతెన పాతదైపోవడంతో ఇప్పటికే భారీ వాహనాల రాకపోకలను దీనిపై నిలిపివేసినట్లు తెలుస్తోంది. గత రెండు రోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తుండటం వల్ల ఇంద్రయానిలో నీటి మట్టం భారీగా పెరిగింది. దీంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. సహాయక చర్యలు చేపట్టేందుకు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సైతం రంగంలోకి దిగాయి.ఈ ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్? షా స్పందించారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పేర్కొన్నారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. ప్రాణ నష్టంపై పూర్తి సమాచారం వచ్చిన తర్వాతే మాట్లాడమని తెలిపారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఇంద్రాయణి నదిపై ఈ ఇనుప వంతెనను 30 ఏళ్ల క్రితం నిర్మించినట్లు స్థానిక ఎమ్మెల్యే తెలిపారు. ఇది కేవలం కాలినడక మార్గమే అని, ప్రమాద సమయంలో వంతెనపై దాదాపు 100 మంది ఉన్నారని చెప్పారు. అందులో అనేక మంది ఒడ్డుకు చేరుకున్నప్పటికీ పలువురు గల్లంతయ్యారని వెల్లడించారు.



## నిమిషాల్లోనే ఘోరం..

- అమ్మవారి దర్శనానికి వచ్చి
- అనంతలోకాలకు ఐదుగురు

**టి మీడియా, జూన్ 15, బాసర :**

బాసరలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ఐదుగురు మరణించారు. ఐదుగురు కూడా ఒకే కుటుంబానికి చెందిన వారుగా గుర్తించారు. వీరంతా హైదరాబాద్‌లోని బేగం బజార్‌కు చెందిన వారని అధికారులు తెలిపారు. గోదావరిలో ఆదివారం ప్రమాదవశాత్తు మునిగి చనిపోయారని తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన మూడు కుటుంబాలు హైదరాబాద్ లో నివాసముంటున్నాయి.. దాదాపు 18 మంది బాసరలోని సరస్వతి అమ్మవారి దర్శనానికి వచ్చారు.. ఈ సందర్భంగా గోదావరిలో పుణ్య స్నానాలు చేస్తుండగా ఐదుగురు గల్లంతయ్యారు.మృతులు రాకేష్ (17), వినోద్ (18), రుతిక్ , మదన్ (18) గుర్తించారు. మరో యువకుడు గల్లంతయ్యాడు.. అతని కోసం గాలిస్తున్నారు. గోదావరిలో తేలిన ఇసుక మెటల వద్దకు చేరుకుని స్నానాలు చేస్తుండగా.. లోతైన ప్రాంతంలో మునిగి చనిపోయారని పోలీసులు తెలిపారు. నాలుగు మృతదేహాలను వెలికితీశారు.. మరొకరి ఆచూకీ లభించాల్సి ఉంది.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి వివరాలు సేకరించారు. గజ ఈతగాళ్ల సాయంతో మృతులను బయటకు వెలికి తీశారు. గోదావరి మొదటి ఘాట్ నుంచి అంబులెన్స్‌లో మృతదేహాలను భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా నాలుగు మృతదేహాలను వెలికితీశారని.. ఇంకొకరు నీటిలోనే ఉన్నారని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. మొత్తం 18 మంది విహార యాత్రగా అమ్మవారి దర్శనం కోసం బాసరకు వచ్చారని.. ఇంతలోనే ఈ ఘోరం జరిగిందని పేర్కొంటున్నారు.



## ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణి

### - గృహజ్యోతి , రీడింగ్‌లో తప్పులున్న ఫిర్యాదు



**టి మీడియ,జూన్ 15, హైదరాబాద్ బ్యూరో :** రాష్ట్రంలో వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలనే సదుద్దేశం తో ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణి నిర్వహిస్తున్నారు. ఎస్పీడీసీ ఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి ప్రత్యేక చొరవతో గత సంవత్సరం జూన్‌లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సంవత్సరంలో కేవలం 120 దరఖాస్తులు వచ్చాయంటే స్పందన ఎలా ఉందో తెలుస్తోంది.

**రాత పూర్వకంగా :** విద్యుత్తు పరంగా ఎలాంటి సమస్య ఉన్నా కంప్లైంట్ చేయవచ్చు. మీటర్ పని చేయకపోయినా, రీడింగ్‌లో తప్పు వచ్చినా, వ్యవసాయం చేసే రైతులకు సిబ్బంది పరంగా ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉన్నా గృహజ్యోతి పథకం అమలు కాకపోయినా, ఇలా ఎలాంటి సమస్య అయినా అధికారులకు రాత పూర్వకంగా తెలియజేయవచ్చు.

**ప్రచారం చేయని కారణంగా:** ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణిని తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తారు. మండల స్థాయిలో ఏఈ, సబ్ డివిజన్‌లో ఏడీఈ, డివిజన్‌లో డీఈలు ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అందుబాటులో ఉంటారు. అదే రోజు జిల్లా కేంద్రంలోని సర్కిల్ ఆఫీస్?లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎస్‌ఈ స్వయంగా కంప్లైంట్ స్వీకరిస్తారు. దీనిపై సరైన విధంగా ప్రచారం చేయని కారణంగా ప్రజలకు తెలియడం లేదు. అధికారులు దృష్టి సారిస్తే ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఎక్కడికక్కడే పరిష్కారం: ప్రతి సోమవారం విద్యుత్తు ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని నిజామాబాద్ విద్యుత్తు శాఖ ఎస్‌ఈ రవీందర్ తెలిపారు. జిల్లాలోని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఈ, ఏడీఈ, డీఈ స్థాయిలో సమస్యలకు పరిష్కారం చూపుతారని, అక్కడ కాకుంటే తమ దృష్టికి తీసుకురావొచ్చని ఆయన పేర్కొన్నారు.

# అర్హులకు ఇందిరమ్మ ఇండ్లలో మొండి చేయి

- నెరవేరని సొంతింటి కల
- అర్హత లేని వారు కమిటీ సభ్యులు

**టీ మీడియా, జూన్ 15, వనపర్తి బ్యూరో :**





తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం నిరాశ్రయుల కోసం అని ఘనంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఇప్పుడు ఇండ్లు ఉన్నవారికే వెళ్లాయి అని గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణాల్లోనూ ప్రజలు చర్చించు కుంటున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా సామాన్యులకు అందేది అంతంత మాత్రమే అని తేటతెల్లమయింది. కాంగ్రెస్ నాయకుల కమిషన్లు, బంధుప్రీతి, నాయకుల సొంత సొంత వర్గాల ఆధిపత్యం ఇప్పుడు ఇందిరమ్మ గృహాల కథను తీర్చిదిద్దుతున్నాయి. ఇందిరమ్మ గృహాల పథకం ఉద్దేశం ప్రకారం గుడిసెల్లో, గుండెలు బద్దలైన కలలతో బతుకుతున్న పేదలకు ఒక ఆశ్రయం కల్పించడం. కానీ వనపర్తి జిల్లాల్లోని గ్రామాలు, మండలాల్లో, మున్సిపాలిటీ లలో ఈ పథకం దారి తప్పింది. పెద్ద భవంతుల్లో నివసించే సంపన్నులు, కమిషన్లు ఇచ్చే డబ్బున్న వాళ్లు వీళ్లే ఇప్పుడు ఈ ఇళ్లను కొట్టేశారు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. మా ఎమ్మెల్యే మా పార్టీ-మా ఇష్టం, మా కమిటీ-మా ఇష్టం అన్నట్టుగా ఇష్టారాజ్యంగా ఈ ఇళ్లను అందజేశారు అని లబ్ధిదారులు లబోతిబో అంటున్నారు. కాంగ్రెస్ జెండా పట్టని వారు, కమిటీ సభ్యులుగా చలామణి అవుతున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒక వార్డులో కౌన్సిలర్ ఇంట్లో పని చేసే మహిళా, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనిచేసే మహిళా, పార్టీలో పని చేయని వారు కమిటీ సభ్యుల అటు ప్రజలు చర్చించుకుంటున్నారు. రాజుల సొమ్ము రాళ్లపాలైనట్టు, పేదల గూడు గద్దల చేతుల్లోకి వెళుతోంది. నీవు ఫైసల్ ఇస్తే ఇల్లు కేటాయిస్తాం అన్నట్టుగా బజారున చర్చలు జోరుగా సాగుతున్నాయి. బంధుప్రీతి, కమిషన్ల ఆటలు, సొంత వర్గాలకు ప్రాధాన్యం ఇవే ఇప్పుడు ఇందిరమ్మ గృహాల కేటాయింపును శాసిస్తున్నాయి. మేం మేఘాన్నను నమ్మి కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేశాం. అధికారంలోకి తెచ్చాం, కానీ, ఇప్పుడు మా గూడు కోసం ఎదురు చూస్తున్నాం. ఇందిరమ్మ గృహాలు పేదల కోసం కాదా? కానీ ఈ ఇళ్లు ఎవరికీ దక్కుతున్నాయి? మొన్నటి దాకా టీఆర్ఎస్ లో ఉన్న నాయకులు కూడా ఇప్పుడు కాంగ్రెస్ గూటికి చేరి ఈ ఇళ్లను కొట్టేస్తున్నారు. ఆది ఎక్కడి న్యాయం? నిజంగా గుడిసెల్లో బతుకుతున్నవారు, కూటికి లేని కటిక పేదలు ఈ జాబితాలో ఎక్కడున్నారు? గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో ఈ అన్యాయం. గురించి మాట్లాడే వారు కొందరు ఉన్నా వాళ్లను నోరు మూయించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. నిజాయితీగా కాంగ్రెస్ కోసం కష్టపడిన కార్యకర్తలు సైతం ఈ పరిస్థితిని చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆలోచించాలి. మేం మీకు నమ్మకంగా ఓటేశాం. పేదల కోసం అన్న ఈ ఇళ్లు, డబ్బున్నవాళ్లకు, సంపన్నులకు కేటాయిస్తే ఎలా? మీరు పేదల గుండెల్లో స్థానం సంపాదించారు. ఇందిరమ్మ గృహాలు నిజంగా గుడిసెలో బతుకుతున్నవారికి, కూటికి లేని పేదలకు చేరేలా చూడండి. సంపన్నులకు డబ్బున్న వారికి, కమిషన్లు ఇచ్చే వారికి కాకుండా, నిజమైన అర్హులకు ఈ ఇళ్లు దక్కేలా చర్యలు తీసుకోవాలి. ఇందిరమ్మ గృహాలు నిజంగా పేదల గూడుగా మారాలి.

## వీహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక భరోసా



**టీ మీడియా,జూన్ 15,గోదావరిఖని :**రామగుండం నియోజకవర్గం,42 వ డివిజన్ పరిధిలోని తిరుమల్ నగర్ కు,చెందిన తాడురి శ్రీనివాస్ గౌడ్,చిన్న వయసు లోనే అనారోగ్యంతో మరణించాడు. కుటుంబ పెద్ద మరణంతో తీవ్ర దుఃఖం లో వున్న వారి పరిస్థితిని చూసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తండ్రిని కోల్పోయిన ఆ చిన్నారులకు సాయాన్ని అందించాల్సిందిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఫౌండర్ హరీష్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు, వారి అభ్యర్థన మేరకు వెంటనే స్పందించిన హరీష్ రెడ్డి 10000,రూపాయల ఆర్థిక సాయంని వెంటనే ఆ కుటుంబానికి అందించాల్సిందిగా విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులకు ఆదేశించారు వారి ఆదేశం మేరకు ఫౌండేషన్ ఇంచార్జ్ సిగిరి రాము ఆధ్వర్యంలో ఆదివారం మృతుని ఇంటికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా వ్యాళ్ళ హరీష్ రెడ్డి స్పందిస్తూ చిన్న వయసులోనే మరణించిన శ్రీనివాస్ గౌడ్ కి నివాళు లర్పిస్తున్నామని తండ్రి లేని చిన్నారులకు భవిష్యత్తులో సాయాన్ని అందించడానికి విహెచ్ఆర్ ఫౌండేషన్ ఎప్పుడు ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు,తిరుమల్,ప్రవీణ్42 వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రోజు కరుణాకర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు బొట్ల పోషం, యాదగిరి,బాలరాజు, సురేష్,రవి,తదితరులు పాల్గొన్నారు



## శిల్పకళకు ఆధ్యుడు విశ్వకర్మ

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, జూన్ 15,మేడ్చల్:**

సూరారం కాలనీ డివిజన్ 129 సూరారం గ్రామంలోని విశ్వకర్మ కాలనీలో నూతనంగా ఏర్పాటుచేసిన విరాట్ విశ్వకర్మ భగవాన్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ ప్రాచీన శిల్పకళకు ఆధ్యుడని అన్నారు. ప్రతీ సంవత్సరం విశ్వకర్మ జయంతి కుత్బుల్లాపూర్ లో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి. హేమలతా సురేష్ రెడ్డి,విశ్వకర్మ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సదానందం, పోచమ్మ దేవాలయం చైర్మన్ ఎస్.జీవన్ రెడ్డి, శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సేవ సంఘం అధ్యక్షులు పి.కృష్ణమాచారి, కార్యనిర్వాహక అధ్యక్షులు కమ్మరి లక్ష్మణా చారి, సమ్మి రెడ్డి, వాసుగుప్త, పెంటాచారి, సోమచారి,రామాచారి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కనకచారి, కస్తూరి బాల్ రాజ్, కమలాకర్, ఏవీ శేషా చారి, తెలంగాణ సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు రైతు నేస్తం కార్యక్రమం

**టి మీడియా, జూన్ 15, పినపాక ప్రతినిధి:**

అశ్వాపురం మండలంలోని తుమ్మలచెరువు రైతు వేదికలో నేడు (సోమవారం) మధ్యాహ్నం మూడు గంటలకు రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించనున్నట్లు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య తెలిపారు. క్లస్టర్ పరిధిలోని పరిధిలోని తుమ్మలచెరువు, వెంకటాపురం, మామిళ్ళ వాయి,గొందిగూడెం, కొత్తూరు, ఎలకలగూడెం గ్రామాల రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం , రైతు వేదికలను వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా అనుసంధాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని, ఖరీఫ్ కు సంబంధించి రైతు భరోసా నిధులు కూడా విడుదల చేయనున్నట్లు తెలిపారు. తుమ్మల చెరువు రైతు వేదిక లో ఏర్పాటు చేయబడిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ద్వారా రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం , వ్యవసాయ శాఖ మంత్రి రైతులతో ముఖాముఖి మాట్లాడుతారని తెలిపారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## డంపింగ్ యార్డులుగా మారుతున్న రహదారులు

- చెత్తలో పడి ఉన్న ధన్యవాదములు బోర్డు
- అధికారుల పట్టింపు శూన్యం..

**టీ మీడియా ,జూన్ 15, కొణిజర్ల :**



మండల పరిధిలో గ్రామాల్లో ఎక్కడ చూసినా, డ్రైనేజీలు,రోడ్ల వెంబడి చెత్త, తదితర వ్యర్ధాలతో కుప్పలు తెప్పలుగా పేరుకుపోయి పారిశుధ్యం అస్త వ్యస్తంగా మారి డంపింగ్ యార్డులుగా మారుతున్నా అధికారులు పట్టింపుకు నోచుకోని దుస్థితి .కొణిజర్ల మండల కేంద్రంతో పాటు ఏ గ్రామంలో చూసినా ఇదే దుస్థితి నెలకొంది.మెయిన్ రోడ్డు పక్కన చిరు దుకాణాలు ఏర్పాటు చేసుకునే వ్యాపారం సాగిస్తున్న కొంతమంది వ్యాపారులు రోజువారి చెత్తను రోడ్ల పక్కన పడేయడంతో డంపింగ్ యార్డులుగా మారుతున్నాయి. రోజు చెత్త సేకరించే ట్రాక్టర్ రాకపోవడంతో ప్రతిరోజు సాయంత్రం పొద్దున రోడ్ల పక్కనే చెత్త పడి వేసిస్తున్నారు. ఇదంతా అధికారులు రోజు చూస్తున్నా కానీ మాకెందుకులే అని పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న తీరుపై ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. కొణిజర్ల బస్వాపురం, వెళ్లే రహదారిలో వైన్ షాపుకు సమీపంలోనే ప్రభుత్వ ధనంతో ఏర్పాటు చేసిన ధన్యవాదములు బోర్డు కిందపడి చెత్తలో కలిసిపోయి ఉంది. అది చూసిన ప్రజలు తమకి సంబంధించిన ఫ్లెక్సీలు సొంతంగా ఏర్పాటు చేసుకున్న జాగ్రత్తగా చూసుకుంటారూ కానీ. ఇది ప్రభుత్వానికి కాబట్టి ఎవరికీ లెక్క లేదన్నట్టు చెత్తకుండీలో పడేసి ఉన్నట్లు ఉన్న కానీ ఏ అధికారులు కూడా పట్టించుకోవడం లేదు అని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో చెత్త శుభ్రం చేసి ఆ బోర్డును యధావిధిగా ఉంచాలని కోరుతున్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సన్మానం

**టీ మీడియా, జూన్ 15, వనపర్తి బ్యూరో :**



పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన పద్మ మన్నెంకొండ కూతురు నిరుపేద కుటుంబంలో పెరిగి పెద్దమందడి ప్రభుత్వ కళాశాలలో హెచ్ఇసి గ్రూపులో వనపర్తి జిల్లాలోని అత్యుత్తమ మార్కులు సాధించినాదుకు శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు, గ్రామ ఎమ్మార్పీఎస్ నాయకులు సన్మానించి శాలువతో ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి ఉన్నత చదువులు చదివి ఎదగాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు, గ్రామ అధ్యక్షులు వెంకట్ రాములు, నాగరాజు, మన్నె, రాములు, ఆంజనేయులు,మనేందర్, మైబు,ఉమేష్,పద్మ, మన్నెంకొండ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్‌ను ప్రారంభించినఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, జూన్ 15,మేడ్చల్:**



జీడిమెట్ల 132డివిజన్ ఎం. ఎన్.రెడ్డి నగర్ లో గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "క్రిసలిస్ హైట్స్" ప్రైమరీ స్కూల్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద కలలకు ప్రారంభం బుడి బుడి అడుగులతోనే ప్రారంభమనే ఆలోచనతో ఆరంభమైన ఈ క్రిసలిస్ హైట్స్ పాఠశాల ఇప్పటికే బెంగళూరు వ్యాప్తంగా మంచి పేరు గడిచిందని, ఇప్పుడు హైదరాబాద్ లో మన సుచిత్ర ప్రాంతంలో నూతన శాఖను ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు డిజిటల్ క్లాస్ లతో కూడిన విద్యను అభ్యసిస్తూ మంచి పేరును గండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శివ కుమారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పద్మ, సత్య రెడ్డి, దివ్యా భారతీ, సుష్మా, రాను మిశ్రా, రుక్మిణి, రామలక్ష్మి, రాధ, మాధవి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కాలే నాగేష్, బాల మల్లేష్,విజయ్ హరీష్, శ్రీకాంత్, మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి, శ్రీదేవి రెడ్డి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహా ఆవిష్కరణలో నాయకులు

**టీ మీడియా, జూన్ 15,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ లోని శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆహ్వానం మేరకు ఏర్పాటు చేసిన శ్రీ సర్దార్ వల్లబ్ భాయ్ పటేల్ విగ్రహా ఆవిష్కరణ మహెూత్సవ కార్యక్రమంలో రాష్ట్ర చిప్ విప్ శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జెండా ఆవిష్కరణలు చేయాలి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ

**టీ మీడియా, జూన్ 15, వనపర్తి బ్యూరో :**



జులై 7 వ తేదీన ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి గ్రామంలో పెద్ద ఎత్తున జెండావిష్కరణలు చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పిలుపునిచ్చారు. పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాదిగల చైతన్య సమావేశం జర్నలిస్టు మన్యం మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘ కాలంగా కొనసాగిన

ఉద్యమం అంతిమంగా విజయం సాధించిందని అన్నారు. మంద కృష్ణ మాదిగ పోరాటం వల్ల ఎస్సీ రిజర్వేషన్లలో 9% వాటా మాదిగలకు లభించిందని అన్నారు. ఈ 9% వర్గీకరణ ఫలాలను అందిపుచ్చుకొని విద్యా ఉద్యోగ రంగాల్లో మాదిగ విద్యార్థులు , నిరుద్యోగులు రాణించాలని అన్నారు. దేశంలో ఎన్నో కుల ఉద్యమాలు పుట్టుకొచ్చిన కాలం విసిరిన సవాళ్ల ముందు నిలబడలేకపోయాయని అన్నారు. కానీ ఒక్క ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాత్రమే అనేక ఆటుపోట్లను అధిగమించి లక్ష్యాన్ని చేరుకుందని అన్నారు. ఇది మాదిగ జాతికి గర్వ కారణమని అన్నారు. ఎస్సీ వర్గీకరణను సాధించుకున్న స్ఫూర్తితోనే మాదిగల్లో ఉన్న పేదరికాన్ని తొలగించు కోవడానికి , సాంఘిక వివక్షతను నిర్మూలించుకోవడానికి , సామాజికంగా, ఆర్థికంగా,రాజకీయంగా అన్ని విధాలుగా అభివృద్ధిలోకి రావడానికి ఇకపై ఉద్యమంలో ముందుకు సాగాలని అన్నారు. ఈ సందర్భంలో వస్తున్న ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని జులై 7 వ తేదీన పెద్ద ఎత్తున ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్నారు. అన్ని కులాల ప్రజలను ఆహ్వానించి వారి సమక్షంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అండగా ఉన్న అన్ని వర్గాల పెద్దలకు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలుపాలని అన్నారు. అనంతరం గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు: ఎ.వెంకట్ రాములు, ఉపాధ్యక్షులు: మైబు, ప్రధాన కార్యదర్శి నరసింహ, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు , ఉమేష్ , నాగరాజు , జి రాజు , సురేష్ ఆంజనేయులు , పెంటన్న , మహేందర్, రాములు, కుల పెద్దలు సింగిరెడ్డి ఘటన్న , గోకరయ్య , పెద్ద వెంకటన్న ,దయ్యం బుచ్చన్న, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## భట్టి జన్మదినం సందర్భంగా రక్తదానం

**టీ మీడియా, జూన్ 15, ముదిగొండ :**




వల్లభి గ్రామంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిచ్చాల అన్వేష్ ఆధ్వర్యంలో భట్టి విక్రమార్కరి జన్మదినం సందర్భంగా తలసేమియా పిల్లలు కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు రక్తదానం చేసి భట్టి విక్రమార్క గారి పట్ల తమ అభిమానం చాటారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలూరి భాస్కర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులుబిచ్చాల బిక్షం, ఏం చిమ్మసర్తి ఎల్లయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భట్టి విక్రమార్క జన్మదినం సందర్భంగా రక్తదానం శిబిరం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం సంతోషదగ్గ విషయం అని , రాబోయే రోజులో మరిన్ని కార్యక్రమాలు ఇలానే చేయాలి అని ఆకాంక్షించారు ,ప్రజలు ఆశీసులతో భట్టి విక్రమార్క మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలి అని కోరారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ లు షేక్ గుడ్ సాహెబ్ , పిల్లుట్ల రాఘవ యడపల్లి భాస్కర్ , చేకూరి రామారావు , బీసీ సెల్ నాయకులు కాకర్ల మాధవరావు , గువ్వల సంగీతరావు , మాజీ సర్పంచ్ బిచ్చాల వెంకటేశ్వర్లు , కొత్తపల్లి కృష్ణ , నల్లగొండ పిచ్చయ్య గారు , బోయినపల్లి చంటి ,పొట్ల నరసింహరావు , కోయ ధనమూర్తి , కొండ రామకోటి , మరికంటి ధనమూర్తి , ఖనేటి వెంకటేశ్వర్లు ,పొట్ల భాస్కర్ ,కొండ సైదులు ,యువజన కాంగ్రెస్ నాయకులు సూరపల్లి అనిల్ , పరికపల్లి వినోద్ , దరిపల్లి వెంకటేష్ ,వంశీ , హరీష్, అభి, రాకేష్, గోపాలరావు, బాలాజీ, మురళి , గోపి, రాము, వెంకట్ ,నాగేంద్ర బాబు , అల్లాద్దీన్ , ఉస్మాన్ , గోపి తదితరులు పాల్గొన్నారు.
పత్రికా ప్రకటన.

## కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ గుర్తిస్తుంది

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జూన్ 15, వనపర్తి బ్యూరో :**



తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ కమిటీలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదయ్య ముదిరాజ్ ని ప్రకటించడం జరిగింది. ఆదివారం యాదయ్య సన్మాన కార్యక్రమంలో భాగంగా మొదటగా పీర్లగుట్టలో చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి మార్గ మధ్యలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి, మహాత్మా గాంధీకి, మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీకి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. నందిమల్ల యాదయ్య సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి , ఏఐపిసి నేషనల్ హెడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి , వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ నిరంతరం పార్టీ కోసం కష్టపడితే పదవులు అవంతట అవే వస్తాయని దానికి ఉదాహరణ నందిమల్ల యాదయ్య అని అన్నారు. పార్టీ తనకేమిచ్చింది అని కాకుండా పార్టీకి నేను ఏమీ ఇవ్వగలను అని తపనతో పార్టీ కోసం కష్టపడితే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో ఉన్నత స్థాయి పదవులు వస్తాయని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. నందిమల్ల యాదయ్య మాట్లాడుతూ 1999 నుంచి కాంగ్రెస్ పార్టీ లో జాయిన్ అయ్యానని ఆ రోజు నుంచి నేటి వరకు చిన్నారెడ్డి నాయకత్వంలోనే పనిచేశానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గ్రామస్థాయి నుండి బలంగా ఉండాలనే భావనతో కమిటీల పర్యవేక్షణ ఏఐసీసీ నెంబర్లు చూసుకుంటున్నారని అందులో భాగంగా శనివారం తమిళనాడు మాజీ ఎంపీ, ఏఐసీసీ సెక్రెటరీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లో ఉన్న సమస్యలను పిసిసి అబ్జర్వర్లు తో తెలుసుకుంటూ పార్టీని బలోపేతం కోసం వచ్చారని తెలిపారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా ప్రభుత్వ న్యాయవాది ట్ కిరణ్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, ధనలక్ష్మి, కమ్మర్ మియా, జిల్లా సమద్ మియా, జానకి రాముడు,లు నారాయణ, పెంటన్న యాదవ్, శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు రాములు యాదవ్,డు విజయ్ కుమార్,ట్ కదిరే రాములు యాదవ్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దశదినకర్మలో కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జూన్ 15,మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి పి ఏ రాజు యాదవ్ గారి అమ్మ శంకరమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పులమల వేసి ఘననివాళిలర్పించిన హన్మంతన్న. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భట్టి జన్మదిన వేడుకలు

- ముఖ్య అతిథిగా గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**టీ మీడియా, జూన్ 15, ముదిగొండ :**



మండల కేంద్రములోని గ్రానైట్ ఫ్యాక్టరీ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర చిన్న తరహా గ్రానైట్ పరిశ్రమల అధ్యక్షుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి భట్టి విక్రమార్క 1365 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారని.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుపరిచే దిశగా సీఎం రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క కృషి చేస్తున్నారని తెలిపారు.. డిప్యూటీ సీఎం పదవి హెూదాలో తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ఎన్నో సేవలు అందిస్తున్నారన్నారు..తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి ఆకాంక్షగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు..భట్టి విక్రమార్క ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ ప్రజలకు నిరంతరం సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో గ్రానైట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పాటిబండ్ల యుగంధర్,పరమేశ్వర రెడ్డి,దొడ్డ రమేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

## నివాళులర్పించిన జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, జూన్ 15, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణం 23వ వార్డులో గోపిరెడ్డి తల్లి లక్ష్మీదేవమ్మ మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఆమె పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గోపిరెడ్డిని ఓదార్చి ధైర్యంగా ఉండాలని మనో ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, 23 వ వార్డు అధ్యక్షుడు నందిమల్ల రాము, అబ్దుల్లా, ముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్క్ ధర్నాను జయప్రదం చెయ్యండి

**టీ మీడియా, జూన్ 15,మేడ్చల్:**




అఖిలపక్ష నాయకుల పిలుపు. ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా తేదీ 17జూన్ నాడు నిర్వహించే ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చెయ్యాలని నేడు షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో వామపక్ష పార్టీల నాయకులు గోడపత్రికను విడుదల చెయ్యడం జరిగింది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణ్,సిపిఐ ఎమ్ ఎల్ నాయకులు అనురాధ,శివబాబు, మాస్ లైన్ కార్యదర్శి ప్రవీణ్,సిపిఎం నాయకులు అంజయ్య,సత్యం, స్వాతి లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మావోయిస్టు లను ఏరివేత పేరుతో చంపుతాం అని బహిరంగాగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన మనిషి జీవించే హక్కును కాలరాయడమే నని,చర్చలు జరుపడానికి సిద్ధం అని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని,ఇతర దేశాలతో చర్చలు జరుపడానికి సిద్ధమైన ప్రభుత్వం,స్వంత పౌరులతో చర్చలు జరపకపోవడం బీజేపీ దుర్నీతిని తెలియచేస్తుందని, ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టు లను అంతం అనే పేరుతో ఖనిజాలను అడవులను కార్పొరేట్ సంస్థలకు ధరదత్తం చెయ్యడేమనని పర్యావరణం ను కాపాడుకోవాలంటే ఆపరేషన్ కాగార్ ను ఆపాల్సిందే నని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావడానికి ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలాని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నర్సింహారెడ్డి,వంశీ, జంబూ,లక్ష్మి,సిపిఎం నాయకులు శ్రీను,కరుణాకర్,ఎమ్ డి బాషా తదితరులు పాల్గొన్నారు

## అత్యాచారం చేసిన నిందితుడిని శిక్షించాలి



**టీ మీడియా, జూన్ 15, సింగరేణి (కారేపల్లి) :** మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని మండల ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు సూరబాక ధనమ్మ, కే ఉమావతి లు డిమాండ్ చేశారు. ఆదివారం కారేపల్లి లో జరిగిన ఐద్వా సమావేశంలో వారు మాట్లాడుతూ కొందరు అభము శుభం తెలియని బాలికలపై ప్రేమ పేరుతో లోపరుచుకొని వారి జీవితాలను ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం వేశారు. పల్లె, పట్టణం అని కాకుండా ప్రతి చోట మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎన్ని చట్టాలున్న మహిళలు లైంగిక వేధింపులకు గురవుతున్నారన్నారు. బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన భూక్య హరి ని పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.